విశాలాంధ్ర

శుక్రవారం 16, డిసెంబరు 2022 | 5

నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలి

ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : నిర్ణీత గడువులోపు ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలని దానికి అధికారి యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ సంబంధించి గాజుల కొల్లువలస లో సుమారు 1734 ఇళ్ల పట్టాలు మంజూరు చేసామన్నారు. ఈ లేఔట్ ని గురువారం తమ్మినేని అధికారులతో వెళ్లి పరిశీలించారు. ఇళ్ళనిర్మాణంలో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఇప్పుడు నిర్మిస్తున్నది జగనన్న కాలనీలు కాదని క్రొత్తగా ఊళ్ళు నే ఈ ప్రభుత్వం నిర్మిస్తుందని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం 1.70 లక్షల మంది లబ్ధిదారుల కు 840 కోట్లు బిల్లులు చెల్లించిందన్నారు. అందులో సిమెంటు ఐరన్, నిర్మాణ సామాగ్రికి 132 కోట్లు చెల్లించిందన్నారు. ఇంతవరకు ఈ ఆర్థిక సంవత్సరానికి 6495 కోట్లు ఖర్చు చేశామ న్నారు. రాష్ట్రంలో 31 లక్ష పట్టాలిచ్చామని అందులో 15 లక్షల ఇల్లు నిర్మాణం శంకుస్థాపన పూర్తిచేసుకుని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఈ గృహాలన్నీ త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ గణపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం రవి సుధా కర్, బొడ్డేపల్లి రమేష్ కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మొందేటి కూర్మా రావు, గురుగుబిల్లి ప్రభాకర్ రావు, కూన రామ కృష్ణ, సాధు చిరంజీవి, చిన్నారావు, మెట్ట జోగారావు, తదితర వైయస్సార్ పార్టీ నాయ కులు కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నీరు, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి

పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర-పలాస : ప్రతి ఒక్కరు నీరు వినియోగం, పారిశుద్ద్యంపై దృష్టిసారించాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. గురువారం యూనిసెఫ్, సార్ప్ సంస్థ సహకారంతో పలాస మున్సిపల్ కౌన్సిల్ మందిరంలో అధికారులకు, ప్రజాసంఘాలకు పట్టణ నీరు - పారిశుద్ద్యం, పరిశుభ్రత యొక్క ప్రజాఆధారిత సేవలపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి అందరు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన ఇంటింటి మంచినీటి కులాయిలను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. అలాగే పలాస మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్ మాట్లాడుతూ యూనిసెఫ్ ఆధ్వర్యంలో జరుగు తున్న శిక్షణలో ప్రతి ఒక్కరు ప్రతి విషయాన్ని క్షున్నంగా నేర్చుకొని వారికి కేటాయించిన ప్రదేశాల్లో సరైన విధంగా విధులు నిర్వహించా లన్నారు. కార్యక్రమంలో మహిళా మార్గదర్శి డైరెక్టర్ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు సంతోష్, జిల్లా మెప్మా సోషల్ సెక్యూరిటీ విజయకుమారి, ఎంఇవో శ్రీనివాస్, అదనపు సిడిపివో పాపినాయుడు, మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కరరావు, సివో స్వప్నలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఇవి ఆఖరి ఎన్నికలు

మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-సారవకోట/నరసన్నపేట : రాష్ట్రంలో 2024వ సంవత్సరంలో శాశనసభకు నిర్వహించే ఎన్నికలు చంద్రబాబునాయుడుకు ఆఖరి ఎన్నికలని, అందుకే లాస్ట్ ఛాన్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. గురువారం సారవకోట మండలం అలుదు పంచాయితీ మాకివలస సచివాలయ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ లబ్ధిదారులకు సంక్షేమ బుక్లెట్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్నను ఆదరించాలని ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్నా రని, గతంలో ఏప్రభుత్వం ఈ స్థాయిలో ఎన్నికల హామీలను అమలు చేయలేదని తెలిపారు. ప్రజలు గతంలో సమస్యలు చెప్పుకునేందుకు ప్రజా ప్రతినిధులకు వద్దకు వెళ్ళేవారని, ప్రస్తుతం తామే ప్రజల గడపలకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఈసి మెంబర్, ధర్మాన పద్మప్రియ, వైకాపా నాయకులు, వరుదు వంశీకృష్ణ, నక్క తులసీదాస్, ఎంపిడివో, విశ్వేశ్వరరావు, తహశీల్దార్, కె.ప్రవళ్ళికా ప్రియా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రబీ ఈ-క్రాప్ నమోదు త్వరితగతిన చేయాలి

వ్యవసాయశాఖ ఏడి, కె.రవీంద్రభారతి

విశాలాంధ్ర-నరసన్నపేట : నియోజకవర్గం లోని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విఏఏలు తమ రైతు భరోసా కేంద్రాల పరిధిలో రబీ సీజన్‌లో ఈ-క్రాప్ నమోదును త్వరతగతిన చేయాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్, కె.రవీంద్ర భారతి అన్నారు. గురువారం ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ నరసన్నపేట మండలంలో 5,171 హెక్టార్లు, పోలాకి మండలంలోని 5,451 హెక్టార్లు, జలుమూరు మండలంలోని 4,564 హెక్టార్లు, సారవకోట మండలంలోని 2,782 హెక్టార్లలో వున్న పంటలను నమోదు చేయాలని తెలిపారు. రబీ సీజన్‌లో రైతులు పండించే వరి, మొక్కజొన్న, మినుము, పెసర, కంది, వేరుశెనగ, నువ్వులు, ప్రొద్దు తిరుగుడు, చెరకు, అరటి, కాయ గూరలు ఈ-క్రాప్ పరిధి లోకి వస్తాయని, డిసెంబర్ నెలాఖరు నాటికి నియోజక వర్గంలో నాలుగు మండలా ల్లో రబీ ఈ-క్రాప్ విఏఏలు పూర్తి చేయాలని ఏడి, రవీంద్రభారతి అన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రజల జీవన విధానం పరిసరాల ప్రభావం వారి ఆరోగ్య పరిస్థితులపై ఎక్కువగా ఉంటుందని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్ అన్నారు. క్లాప్ కార్యక్రమాన్ని వార్డు పరిధిలో బాసుదేవ క్వార్టర్స్, వి.కె.పేట, అప్పన్నపేట, కొత్తవీధి ప్రాంతాల్లో పర్యటించి చెత్తల నిర్వాహణపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. చెత్తలను కాలువల్లో, రోడ్లపై ఎక్కడికక్కడ వేయకుండా ఉండాలని మహిళలను కోరారు. ఆర్పీలు కొవ్వాడ శ్రీదేవి, రవణమ్మల సమన్వయం తో వార్డు శానిటరీ సెక్రటరీ ప్రియాంక, వెల్ఫేర్ సెక్రటరీ ఊర్వశిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడ్మిన్ సెక్రటరీ కనకరత్నం, హెల్త్ అసిస్టెంట్ కుమారి, ఆశా వర్కర్లు సరోజ, రామలక్ష్మి తదితరులు పాల్గొని చెత్త నిర్వాహణ పద్దతులను ప్రజలకు వివరించారు. వ్యర్ధాల నుండి విద్యుత్ ఉత్పత్తి కార్యక్రమాన్ని చేపడుతున్నందున ప్రజలు చెత్తల సేకరణ సిబ్బందికి తోడ్పాటు అందివ్వాలని కోరారు.

వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆడబిడ్డల భద్రత కరువు

మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాలం రమేష్

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆడబిడ్డలకు భద్రత లేకుండా పోయిందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బెందాలం రమేష్ అన్నారు. మండలంలోని కవిటి గ్రామ పంచాయతీలోని కే కొత్తూరు గ్రామంలో తెదేపా మండల నాయకుల తో కలిసి ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. గత మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికమైందని, నిత్యవసర వస్తువులు పైన రెట్టింపు రేట్లతో పేదలకు అందకుండా పోయిందని, రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, రాష్ట్రంలో గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు మళ్ళీ సీఎం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిపాన వెంకట రమణ, మణిచంద్ర ప్రకాష్, కొర్రాయి వాసుదేవ రావు, బాస్ దేవ్ రౌల్లో, బి విజయ్ కృష్ణ,ఐ టి డి పి రాష్ట్ర కార్యదర్శి పుల్లట రాజు, లోల్ల శ్రీనివాస్, బెందాలం తిరుమలరావు, రఘుపాత్రుని శ్రీనివాసరావు పట్నాయక్, బార్ల చిన్నబాబు, పొల్లాయి లోకనాథం, హరికృష్ణ బిసాయి, కొరికానా కూర్మా రావు తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ బిఈడి కళాశాలలో చదువుతున్న విద్యార్థుల నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను గురువారం విడుదల చేశారు. మొత్తం 814 మంది ఈ పరీక్షలకు హాజరు కాగా 751 మంది ఉత్తీర్ణులై 92.26% ఫలితాలను సాధించారు. ఫలితాలు వివరాలను వర్సిటీ వెబ్సైట్లో పొందుపరిచామని పరీక్షలు విభాగం డాక్టర్ తెలిపారు.

అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని టీడీపీ నాయకులు అన్నారు. గురువారం పల్లివూరులో ఇదేం ఖర్మరా మన రాష్ట్రానికి ర్యాలీని నిర్వహించారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని, ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సూరాడ మోహనరావు, అరసవల్లి ఉమామహేశ్వరరావు, కర్ని రమణ, బుల్లోజు శశిభూషన్, పుచ్చ ఈశ్వరరావులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శ

విశాలాంధ్ర-పలాస : మండలం చిన్ననీలావతి గ్రామానికి చెందిన పుచ్చ భాస్కరరావు తల్లి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష మృతుని కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమెతో పాటు లక్ష్మణరావు, మాధవరావు, కె.ఢిల్లీ, పురుషోత్తం, కుమార్ రాజు, జోగారావు, ఆనంద్, సోమేశ్వరరావులు ఉన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే గ్రామాలాభివృద్ధి

విశాలాంధ్ర-మందస : సీఎం జగన్మోహనరెడ్డి, వైసీపీ ప్రభుత్వంలోనే గ్రామాలాభివృద్ధి చెందుతున్నా యని ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. గురువారం ఐటిడిఏ నిధులతో బుడారిసింగ్ పంచాయతీ పాతకోట గ్రామంలో 16 లక్షల రూపాయల నిధులతో అంగన్వాడీ భవనం నిర్మాణానికి, మందసలో జిజిఎంపి నిధులతో డ్రైనేజీ నిర్మాణాలకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా మని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సీర లోకనాథం, సర్పంచ్‌లు సురేష్ పాణిగ్రాహి, అగ్గున్న సూర్యారావు, చెరుకుపల్లి యల్లమ్మ లక్ష్మణరావు, ఎంపిటిసి బెహరా, వైస్ ఎంపిపిలు కొర్నాన ఆదినారాయణలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం దిశగా కృషి

సర్పంచ్ పూడి లక్ష్మణరావు

విశాలాంధ్ర-కవిటి : అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం చిన్న యర్రగోవింద పుట్టుగ గ్రామంలో నూతనంగా మంజూరు అయిన అంగన్వాడీ భవనం నిర్మాణానికి సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ నాడు నేడు పేజ్ టు నిధులు భాగంగా 16 లక్షల రూపాయలతో భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కో- ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎంపీటీసీ పూడి నీలచలం, దుద్ది హేమలత ధర్మారావు,మానిక శంకర్ ప్రధాన్,వార్డు సభ్యులు యర్ర లక్ష్మీ,దశ్య కమల, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత పొట్టి శ్రీరాములు

అమరజీవి వర్ధంతి

విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించిన ఎస్పీ జి.ఆర్. రాధిక, ఏ.ఎస్పీ నాగమణికంత, అదనపు ఎస్పీ విఠలేశ్వర్‌లు ఈ సందర్భంగా ఆ మహనీయుని త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఎం. మహేంద్ర, ఎస్. బాలరాజు, ఏస్. వాసుదేవ్, ఏ.ఓ ఎం. శివ రామ రాజు, కార్యాలయ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కవిటిలో : నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత పొట్టి శ్రీరాములని ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,ఎంపీడీవో పైల సూర్యనారా యణ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రమైన కవిటి ఎంపీడీవో కార్యాల యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, ఎంపీడీవో సూర్యనారా యణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు గొప్పదనాన్ని, ఆయన చేసిన త్యాగ ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని, అమరజీవి త్యాగాన్ని తెలుగు ప్రజలందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజ్ సాహు, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలచలం, కృష్ణారెడ్డి, భీమసేన్, ఎలమంచి నీలయ్య,ఎన్ని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పి వై జి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భ ంగా ప్రధానోపాధ్యాయులు దేవదాస్ ఆధ్వర్యంలో వల్ల భాయ్ పటేల్,పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. అనంతరం ప్రధానో పాధ్యాయులు దేవదాస్ మాట్లాడుతూ వల్లభాయ పటేల్ భారత దేశానికి మొదటి హెూం మంత్రిగా పని చేసి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు.అనంతరం పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలోని కవిటి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహనీయులు పొట్టి శ్రీరాములు,ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు ప్రిన్సిపాల్ పండి బిందు మాధవి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహనీయుల విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హిరమండలంలో : మండలకేంద్ర మైన హిర మండలం పెద్ద కోరాడలోని శ్రీరామేశ్వరి డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా హిరమండలం పిఎసిఎస్ అధ్యక్షులు ఏవి సురేష్ ఆధ్వర్యంలో అమరజీవి కి ఘన నివాళి గురు వారం అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నేటి యువతకు పొట్టి శ్రీరాములు ఎంతో స్ఫూర్తిదాయకులని మహాత్మా గాంధీ ప్రియ శిష్యులైన పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రము కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి మరణించిన రోజు ఈ రోజు కావడం చాలా దురదృష్టకరమని కానీ ఆయన ఆత్మ త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రా ఆవిర్భావానికి దోహద పడిందని, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన కృషి తెలుగుజాతి మరవలేరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెడ్డి గోపాలరావు మాస్టారు ఏవో జి సురేష్ అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు 11,512 మంది లబ్దిదారులకు రూ.49.22 కోట్లు

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్: నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు 11,512 మంది లబ్దిదారులకు రూ.49.22 కోట్ల మంజూరు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీ లబ్దిదారులకు "నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమంలో భాగముగా ఈ రోజు అనగా 2022, డిసెంబర్ 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తముగా లబ్ధిదారుల ఖాతాలలోనికి రూ.628.00 కోట్లు జమచేయడము జరిగినది. అందులో భాగముగా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి 11,512 మంది లబ్దిదారులకు రూ.49.22 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వము మంజూరు చేయడము జరిగిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరోగ్య భీమా లేక ఇబ్బందులు

విశాలాంధ్ర-రణస్థలం : గ్రామ సచివాలయ ఉద్యోగులు ఈహెచ్ఎస్ సదుపాయం లేక 3 సంవత్సరాల నుంచి తీవ్ర ఇబ్బందులకి గురవు తున్నారని, ఉద్యోగం మీదే ఆధారపడి ఉండటం వలన చాలా ఉద్యోగుల కుటుంబాలు అనారోగ్యం వచ్చినప్పు డల్లా ఆర్థికంగా కుదేలు అవుతున్నా యని, జిల్లా సర్వే సంఘ అధ్యక్షులు మధుబాబు బూరాడ తెలియజేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా వజ్రపకొత్తూరు మండలంలో పనిచేస్తున్న ఒక గ్రామ సర్వేయర్ వాళ్ల పాప కిడ్నీ సమస్యతో వైజాగ్ లోని మెడికవర్ హాస్పిటల్ లో చేరారన్నారు. తమతో పనిచేస్తున్న ఉద్యోగి కుటుంబంలో కష్టం రావడంతో సర్వే శాఖ ఉద్యో గులు, ఇతర ఉద్యోగులు తమ వంతు సాయంగా సుమారు రూ.64వేలు అందించారన్నారు. తమ సంఘంలో ఉద్యో గులంతా సమస్యలు వచ్చిన పుడు ఐక మత్యంగా ఉండి, ఒక రికొకరు సహాయ పడతామని, యూని యన్ పిలుపు నివ్వగానే స్పందించిన రాష్ట్రంలోని వివిధ జిల్లా సర్వే ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ప్రభుత్వం నుంచి కూడా ఉద్యోగుల ఆరోగ్య భద్రత కొరకు సత్వరమే చర్యలు తీసుకోవాలని, ఫీల్డ్‌లో నిత్యం ఉండే సర్వేయర్స్‌కి రిస్క్ అలెవెన్సు సదుపాయం కూడా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి : తమ్మినేని చిరంజీవి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేదాకా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ పేర్కొన్నారు. సరుబుజ్జిలి మండల నాయకులు కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజును పార్టీ నాయకులకు కార్యకర్తలకు చిరంజీవి నాగ్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలను ద్వారా ప్రజలకు జవాబుదారీ పాలన అందిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ప్రతి సచివాలయం పరిధిలోని ముగ్గురు పర్యవేక్షకులను నియమించాలని అదేవిధంగా ప్రతి వాలంటీర్ పరిధిలో ఇద్దరు గృహ సారథులను నియమించాలని నాయకులు కార్యకర్తలకు తెలియజేశారు పార్టీ అప్ప చెప్పిన ఈ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పూర్తిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎంపీపీ కేవీజీ సత్యనారాయణ, జెడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బెవర మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోయిలాపు చంద్రశేఖర్, మండల మహిళా అధ్యక్షురాలు బొడ్డేపల్లి చామంతమ్మ వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పెరిగిన ధరలు తగ్గాలంటే సైకో పాలనకు బుద్ధి చెప్పాలి

విశాలాంధ్ర-టెక్కలి: పెరిగిన ధరలు తగ్గాలంటే ఈ సైకో పాలనని ఓటుతో బుద్ధి చెప్పి తరిమి కొట్టాలని టిడిపి శ్రేణులు అన్నారు. గురువారం మండ లంలోని లింగాలవలస పంచా యతీ, బలరాంపురం గ్రామంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, గత ప్రభుత్వంలో ఒక ట్రాక్టర్ ఇసుక రెండువేల రూపాయలు ఉండగా, జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక మూడు రెట్లు పెంచిందని ఆరోపించారు. అనంతరం సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలని ఫ్లెక్సీలు పట్టుకుంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేస్తూ రాష్ట్రానికి పట్టిన ఈ కర్మను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి రాము, రెయ్యి ప్రీతిష్, బెహరా కాళీ, ఇప్పిలి జగదీష్, అన్నెపు వాసు, సంపతిరావు భాస్కరరావు, దవల రామారావు, బగాది సునీల్, బసవల్ల అప్పలస్వామి, పేర మురళి, దల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఒడిస్సా ధాన్యం రాకుండా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-కంచిలి : రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం కంచిలి మండలంలోకి అక్రమం గా తరలివస్తున్న ఒరిస్సా ధాన్యాన్ని రాకుండా చూడాలని రైతు కులం సభ్యులు కోరారు. ఈ మేరకు సంఘ ప్రతినిధులు జే ప్రసాదరావు, గుడ్డి భద్ర వేణు, మాదిన రామారావు తదితరులు గురువారం స్థానిక తహసిల్దార్ హైమావతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఒడిస్సా నుంచి మండల సరిహద్దుల ద్వారా ఒడిస్సా ధాన్యం అక్రమంగా రవాణా అవుతున్న య. దీనివల్ల స్థానిక రైతులకు తమ ధాన్యం అమ్ముకునే పరిస్థితులు లేకుండా పోతున్నాయి అన్నారు. అక్రమ రవాణాను అరికట్టి మండల రైతాంగానికి న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పంది దేవేంద్రమూర్తి, కే ఉమాపతి, ఆనందరాజు, కృష్ణారావు, లక్ష్మీనారాయణ, జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి పొట్టి శ్రీరాములు అమరజీవి గా మనందరి మదిలో చిరస్థాయిగా మిగిలారని కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ కితాబి చ్చారు. గురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేషకృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం పనిచేసిన మహనీయుడు శ్రీరాములు అని తెలిపారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్న మహెూన్నతుడు అని, ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలు అర్పించిన ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన పేరుతో జిల్లా ఉండటం ఆయన త్యాగాలకు గుర్తుగా నిలుస్తాయన్నారు. అటువంటి మహనీయుడుని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలసిన తరుణమిదని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బృందం తనిఖీలు

విశాలాంధ్ర-జలుమూరు : రాష్ట్ర ప్రభుత్వ బృందం బి. నారద ముని, డిప్యూటీ కలెక్టర్ పాగోదు రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని 17శాతం కన్నా తక్కువ తేమ ఉన్న ధాన్యమును వెంటనే మిల్లులకు పంపించాలని, ఆర్బీకే సిబ్బందికి, ఏజెన్సీ వారికి సూచనలు చేశారు. అలాగే మిల్లు వద్ద ఉన్న కస్టోడియన్ అధికారి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యమును దించుకునే బాధ్యత ఉందన్నారు. మిల్లర్ ఏమైనా ఇబ్బందులు పెడితే తాసిల్దార్‌ని గాని లేదా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ వారిని సంప్రదించాలన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రంలోని ఉన్న గ్రామ వ్యవసాయ అధికారి మరియు టెక్నికల్ అసిస్టెంట్ రైతులకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని భరోసా ఇవ్వాలని తెలియజేశారు.

సచివాలయాలను ఎంపీడీవో సందర్శన



విశాలాంధ్ర-కంచిలి: తలతంపర 1, 2, పెద్ద శ్రీరాంపురం, పురుషోత్తపురం సచివాలయాలను స్థానిక ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సచివా లయ సిబ్బంది, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పీఎం జేఏవై హెల్త్ కార్డుల మంజూరుకు సిబ్బంది దృష్టి సారించాలని సూచించారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా ఈ హెల్త్ కార్డుల మంజూరు చేయాలన్నారు. ఈ కార్డులు ఉంటే దేశంలో ఎక్కడ ప్రమాదం జరిగిన ఈ కేవైసీ ద్వారా సహాయాన్ని పొందవచ్చు అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి హెల్త్ కార్డుల మంజూరు త్వరితగతిన చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుకు సంబంధించి వీఆర్వోల ఫోన్లో ప్రత్యేక యాప్లు ఉన్నాయని, వాటి ద్వారా ద్రౌవత్రాల మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పైల మోహన్ రావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రైతులతో జీవామృతం తయారీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం సంతబొమ్మాళి పంచాయతీ, లక్ష్మీపురం క్లస్టర్ సవరపేట యూనిట్ ఈరోజు తుంగాం గ్రామంలో నక్కరామకుమారి, తంగి శంఖయ్య అనే రైతులుతో, 1000 కేజీల ఘన జీవామృతం తయారు చేశారు. ఘనజీవామృతం దుక్కు దున్న తర్వాత వేసుకొని వేరుశనగ విత్తనాలు వేసుకుంటే, మొక్క ఎదుగుదల పోషకాలు వృద్ధి చెందుతాయని ఎస్‌డిఏ సింహాచలం తెలిపారు. చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు మహిళలు ఎల్2 ఉష, ఐసిఆర్ పి, వేణమ్మ పాల్గొన్నారు.

ఎల్‌ఎన్‌పేట మండలంలో శ్రీకాంత్ పర్యటన

విశాలాంధ్ర-ఎల్‌ఎన్‌పేట : మండలంలోని కరకవలస, కుసుమలపాడు, డొంకల బడవంజ గ్రామాల్లో రాష్ట్ర తూర్పుకార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ గురువారం పర్యటించారు. కరకవలస, కుసుమలపాడు గ్రామాల్లో వెలసి యున్న శ్రీదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ముందుగా కుసుమల పాడు గ్రామంలో ప్రతీ ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుసుమలపాడు గ్రామానికి చెందిన బుక్క ముత్యాలమ్మ, డొంకల బడవంజ గ్రామానికి చెందిన పిల్లా సూర్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న పారశెల్లి వెంకటరావును పరామర్శించి మెరుగైన వైద్యం కోసం సంబంధిత డాక్టర్లతో మాట్లాడి వైద్య సేవలు అందిస్తామని వారికి బరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో కిలారి వెంకటరమణ, పిర్ల సీతారాం, బి.ఆనంద్, మనోజ్, గేదెల శ్రీనువాసరావు, కాగితాపల్లి అర్జునరావు, గేదెల లీలాద్రి, బుక్క చంద్రరరావు, చిరంజీవి, మెండశ్రీనివాసరావు, సతివాడ శ్రీనివాసరావు, గేదెల విశ్వేశ్వరరావు, సత్యలింగం, రామ్మోహన రావు, పైల తవిటినాయుడు, లచ్చయ్య తధితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

విశాలాంధ్ర-టెక్కలి: ఏపీ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా మ్యాథ్స్ టాలెంట్ టెస్టును అమ్మఒడి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం నిర్వహించారు. ఈ పరీక్షకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. టెక్కలి నియోజక వర్గానికి అధ్యక్షులైన నౌపాడ సింహాచలం, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బరాటం శ్రీనివాసరావు, పూర్తి బాధ్యతలు తీసుకుని టెక్కలి ప్రైవేటు యాజమాన్యాలను ఇందులో భాగస్వామ్యం చేసి పరీక్షను నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టును రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెట్ట జనార్ధన్ రావు, జిల్లా అధ్యక్షులు గట్టి పాపారావు సహకారంతో, సహకరించిన తోటి ఉపాధ్యాయులకు, నౌపాడ సింహాచలం, బరాటం. శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ ఆస్తులకు భద్రత కల్పించండి : సభాపతి తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం గాజుల కొల్లివలసలోని జగనన్న ఇళ్ల కాలనీలో నిర్మాణాలను పరిశీలించారు. నెల రోజులుగా నీటి సౌకర్యం లేక నిర్మాణాలు నిలిచిపోయాయని లబ్ధిదారులు చెప్పడంతో మున్సిపల్ అధికారుల్ని ఆరా తీశారు. ట్యాంకర్లు, మోటార్లు, స్టార్టర్లు ఎప్పటికప్పుడు చేస్తున్నప్పటికీ ఎవరో దొంగిలిస్తున్నారని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని కమిషనర్ రవి సుధాకర్, ఏ ఈ అప్పలనాయుడు సీతారాంకు వివరించారు. ఇంత పెద్ద ప్రాజెక్టులో భద్రత లేకపోవడం అది ప్రభుత్వ వైఫల్యంగా భావించి పోలీస్ అధికారితో మాట్లాడారు. ఇప్పటికే దొంగతనం చేసిన ఒకరిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా కొన్ని వాటర్లు బయటపడ్డాయని సీఐ పైడయ్య వివరణ ఇచ్చారు. సుమారు 100 కోట్ల ప్రాజెక్టుకి భద్రత లేకపోవడంపై తమ్మినేని ఆగ్రహించారు. తక్షణమే పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. కొత్త మోటార్ కనెక్షన్లు అందించి లబ్ధిదారులకు నీరు అందించాలని అప్పుడే నిర్మాణాలు తూర్పుకెత్తిన పూర్తి అవుతాయని వివరించారు. నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలు అరికట్టాలని అధికారులకు తెలిపారు. అలాగే లబ్ధిదారులు కూడా ఒక గంట కనిపెట్టాలని అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే అధికారులకు తెలియజేయాల ని అన్నారు. ఎక్కువ మొత్తంలో నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాల్లో దొంగతనాలు అరికట్టవలసిన బాధ్యత పోలీసులపై ఉంది.

చేనేత వాడలో జేమ్స్ ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-పొందూరు : కాశీ విశ్వేశ్వర దేవాంగ యువజన సంఘం, రోటరీ క్లబ్ శ్రీకాకుళం వారి సౌజన్యంతో రాగోలు జేమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక భరంపురం వీధులో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల ఉప ఎంపీపీ కాకర్ల చెల్లమాంబ ప్రారంభించారు. ఈ శిబిరానికి మండల నలు మూలల నుండి గుండె కీళ్లు కంటి మరి యు సాధారణ రోగులు కదలి వచ్చారు. అనుభవజ్ఞులైన వైద్యులకి తనిఖీలు నిర్వహించిన అనంతరం అవసరమైనటువంటి రోగులకు జేమ్స్ హాస్పటల్కు తరలించే కార్యక్రమం చేపట్టారు. తనిఖీలైన రోగులకు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్అధ్యక్షులు అన్నపు సత్యనారాయణ సెక్రటరీ బరాటం శ్రీనివాసరావు పబ్లిక్ ఇమేజ్ చైర్మెన్ ఎస్ వసంతరావు దేవాంగుల సంఘం అధ్యక్షులు గోరు అప్పలసూరి కమ్యూనిటీ సర్వీస్ చైర్మన్ మంత్రి వెంకటస్వాములతో పాటు రాగోలు జేమ్స్ హాస్పిటల్ అసిస్టెంట్ మేనేజర్ ఎం సింహాచలం ఏరియా మేనేజర్ అండ్ రాజు పిఆర్ఓ కాళిదాసు వైద్య సిబ్బంది పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు.

రాష్ట్రస్థాయి చిత్రకళా పోటీల్లో సత్తాచాటిన బోరుభద్ర విద్యార్థులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : కోనసీమ చిత్రకళా పరిషత్, అమలాపురం వారు నిర్వ హించిన రాష్ట్ర స్థాయి చిత్రకళా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర విద్యార్థులు ఎనిమిది బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు సాధించి సత్తా చాటినట్లు ప్రధానోపాధ్యాయులు టి.వి.రమణమూర్తి, డ్రాయింగ్ ఉపాధ్యా యులు ఏ.శంకరరావు తెలియజేసారు. ఈ సందర్భంగా బంగారు పతకాలు పొందిన విద్యార్థులు కె.విజయేంద్ర, ఎల్.భానుప్రసాద్, ఎల్.యుగంధర్, కె.గాయిత్రి, యు.చందు, సి.హెచ్.స్వరూప బి.గణేష్, కె.సాయి కుమార్ లను, వెండి పతకాలు సాధించిన ఎమ్.రీతికా, టి.సాయిలను, విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపడానికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఏ.శంకరరావును ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పాఠశాల కి అరుదైన గౌరవం తెచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దిన ఏ. శంకర రావు వంటి డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఉండడం ఈ పాఠశాల విద్యార్థుల అదృష్టం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.తిరుపతిరావు, టి.లోకేశ్వరరావు, డి.ఉమా శంకర్, బి.తాతారావు, ఏ. వెంకట రెడ్డి, లక్ష్మణ రావు, శాంతా రావు, కృష్ణారావు, కె.త్రినాధ రావు ఎర్రయ్య, పి.అప్పలరాజు,కె.తవిట రెడ్డి, కె.రమణమ్మ, డి.ఉమాదేవి, టి.విజయలక్ష్మి, బి.నాగమణి పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతిరూపం పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి శిరీషా అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పలాస తెలుగుదేశం కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో వజ్జ బాబూరావు, కామేశ్వరరావు, గాలి క్రిష్టారావు, బడ్డ నాగరాజు, నవీన్, హరిశంకర్, నర్సింహులు పాల్గొన్నారు.

3వ రోజుకు చేరిన జిల్లా జోన్-1 క్రీడలు

విశాలాంధ్ర-పలాస: మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 66వ శ్రీకాకులం జిల్లా జోన్-1 అంతర పాఠశాలల బాలబాలికల జూనియర్, సీనియర్స్ ఆటల పోటీలు మూడో రోజుకు చేరుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు, విద్యా కమిటీ చైర్మన్ ఆర్.రమేష్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీల్లో గురువారం కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటిన్, రన్నింగ్ పోటీలు హెరాహెరీగా జరిగాయి. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి, తవిటయ్య, హరిబాబు, పద్మలోచనంలు పాల్గొన్నారు.

పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మేజరు పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలకు పారిశుద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని కోటబొమ్మాళి పంచాయతీ కార్యదర్శి రఘుపాత్రుని యోగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం పారిశుద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగా గ్రామంలో ఎప్పటికప్పుడు తడి,పొడి చెత్తను సేకరించి డపింగ్ యార్డులకు తరలిస్తున్నామని తెలిపారు. నిత్యం పారిశుద్యకార్మికులు పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలలో ఉన్న కాలనీలు, వీధులు ప్రతి రోజు శుభ్రం చేసి, చెత్తను తొలగించటం జరుగుతుంద న్నారు. అలాగే వారానికోసారి డ్రైనేజీలు శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లటం జరుగుతుందన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో మోడల్ స్కూల్ విధ్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట : పోలాకి మండల పరిధిలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో పోలాకి మండలం ఈదులవలస ఏపి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలకు చెందిన విధ్యార్థులు ప్రతిభ కనబర్చారు. మండలంలోని ప్రియాగ్రహారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎగ్జిబిషన్‌లో మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న పి.యుగంధర్, ఎం.పవన్‌కుమార్ ప్రధమ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, పైడి ప్రవీణ విధ్యార్థులకు పుష్పగుచ్ఛాన్ని అందచేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు, పిఈటి తదితరులు పాల్గొన్నారు.

గ్రీగ్స్ పోటీలో ఆల్ రౌండర్ కుప్పిలి విద్యార్థులు

- వ్యక్తిగత విభాగంలో శ్రీమణి
- ముగిసిన గ్రిక్స్ పోటీలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: తొగరాం పాఠశాల మైదానంలో నిర్వహించిన గ్రిక్స్ పోటీల్లో ఎచ్చెర్ల మండలం కుప్పిలి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆల్ రౌండర్ ప్రతిభ కన బరిచారు. వ్యక్తిగత విభాగంలో ఆమదాలవలస గవర్నమెంట్ పాఠశాలకు చెందిన శ్రీమణి మూడు స్థాయిలో రన్నింగ్, హై జంప్ విభాగంలో ప్రథమ స్థానం నిలిచారు. వ్యక్తిగత ఛాంపియన్గా శ్రీమణి నిలిచారు. మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ ఆటలు పోటీలో ఎనిమిది మండలా లకు చెందిన పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో అన్ని పాఠశాలల విద్యార్థులు ఒక్కో విభాగంలో ఒక్కొక్కరు ప్రతిభ కనబ రిచారు. బాలురు బాలికలు విభాగాల పోటీల్లో గురువారం ముగిసాయి. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు లో నిలిచిన వారికి బహు మతులు అందించారు. వ్యాయామ ఉపా ధ్యాయులు మరి కొంతమంది స్వచ్ఛంద సంస్థలు ఈ పోటీలకు ఆర్థిక సహాయం అందించి భాగస్వాములు అయ్యారు. విద్యాశాఖ అధి కారులు క్రీడ విభాగానికి కేటాయించిన కనీస నిధులు మొత్తాన్ని కూడా సీఎం క్రీడల పోటీలకు కేటాయించకపోవడం చర్చిని అంశంగా మారింది. బాల బాలికలకు విడివిడిగా రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్, జావలిన్ త్రో, కోకో, కబడ్డీ, వాలీ బాల్, షాట్ పుట్, ట్రిపుల్జుట్, డిస్క్ త్రో తదితర క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కార్య క్రమంలో విజేతలకు స్థానిక నాయకులు, ఉపా ధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విజే తలకు బహుమతులు అందించారు. మూడు రోజులపాటు వీడా పోటీలు నిర్వహించిన నిర్వా హకులకు పలువురు అందించారు.

పట్టణంలో కల్తీ పెట్రోల్ విక్రయాలు

- పట్టించుకోని అధికారులు
- గగ్గోలు పెడుతున్న వాహనదారులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణంలో కల్తీ పెట్రోల్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పట్టణ సమీపంలో గల పాత ఆమదాలవలస సమీపంలో ఉన్న ఓ పెట్రోల్ బంకులు నిత్యం కల్తీ పెట్రోల్ విక్రయాలు జరుగుతున్నట్లు వాహన దారులు వాపోతు న్నారు. కల్తీ పెట్రోల్ విక్రయాలతో పాటు చెల్లించిన డబ్బులకు తక్కువ పెట్రోల్ కూడా రీడింగ్ నమోదు అవుతున్నట్లు పలువురు వాహన దారులు విమర్శలు చేస్తున్నారు. ఇచ్చిన డబ్బులకు తక్కువ పెట్రోల్ రావడంతో వాహ నదారులు బంకు సిబ్బందికి ప్రశ్నించగా తమకేమీ తెలియదని పెట్రోల్ బంక్ యజమాని ఎలా చెబితే అలాగే పెట్రోల్ వస్తుందని సమాధానం చెబుతున్నారు. పెట్రోల్ నమోదు చేసే రీడింగుల్లో బంకు యజమానులు తమ చేతివాటం ప్రదర్శిస్తూ వాహనదారుల జేబులకు చిల్లులు పెడుతు న్నారు. మరోవైపు బంకులో ఉండవలసిన సౌకర్యాలు ఏమీ కనిపించడం లేదు. నిబంధన ప్రకారం బంకులు కార్బన్డయాక్సైడ్ సిలిండర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. దీంతో పాటు ఇనుప బకెట్లో ఇసుక నిల్వ ఉంచాలి. ఏదైనా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవిస్తే వాటి నివారించడానికి ఇసుక బకెట్లు, కార్బన్‌యాక్సిలిండర్లు ఎంతగానో ఉపయోగపడతాయి. నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా బంకుల్లో పెట్రోల్ జరుగుతున్న సంబంధిత అధికారులు పరిశీలన చేసే దాఖలాలు కనిపించడం లేదు. మరోవైపు వాహనదారుడు బంకులు పెట్రోల్ వేసుకుంటే ఆ వాహనానికి గాలి చెకింగ్ చేసే మిషన్లు అందుబాటులో ఉంచాలి. గాలి చెక్ చేసే మిషన్ కేవలం దిష్టిబొమ్మల దర్శనాలు ఇస్తున్నాయా తప్ప వాటిని వాహనదారులకు ఉపయోగించడం లేదు. బంకులు వాహనాలకు తగిన పార్కింగ్ సదు పాయం, వాహనదారులకు మరుగుదొడ్లు అందు బాటులో ఉండాల్సి ఉన్న అవేవీ ఈ బంకులో కనిపించడం లేదు. కనీస నిబంధనలు పాటించ కుండా ఏళ్ల తరబడి పెట్రోల్ బంక్ నుంచి ఆయిల్ విక్రయాలు జరుగుతున్న సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్న దాని పై పలు విమర్శలకు దారితీస్తుంది. పెట్రోల్ బంకులు సివిల్ సప్లై కు చెందిన అధికారులు నిత్యం పర్యవేక్షణ ఉండాలి. ఏమైనా లోపాలు ఉంటే వాటిని గుర్తించి ఉన్నతాధికారి అయినా డిఎస్‌ఓకు వివరాలు అందజేయాల్సి ఉంది. పెట్రోల్ బంకుల్లో దాడులు చేసే దాఖలాలు ఒక్కనాడు అయినా కనిపించలేదు. ఎప్పటికైనా కల్తీ

పెట్రోల్ విక్రయిస్తున్న బంకుపై పరిశీలన చేస్తే ఎన్నో అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు వాహనదారులు వాపోతున్నారు. కల్తీ పెట్రోల్ వలన వాహనాలు నిత్య మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో పలువురు వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో 4 పెట్రోల్ బంకులు ఉండగా మరో ఫిల్లింగ్ స్టేషన్ కూడా తయారవు తుంది. అలాగే మునగవలస ఫిల్లింగ్ స్టేషన్లో పరిస్థితి కూడా అధ్వానంగా ఉందని పలువురు వాహన చోదకులు ఆవేదన తున్నారు. తూనికలు కొలతలు అధికారులు నెల మామూళ్లకే పరిమితమైనారన్న విమర్శలు ఉన్నాయి. ఏదేమైనప్పటికీ ఉన్నతాధికారుల దృష్టి సారించి ఆయిల్ ఫిల్లింగ్ కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలను వెలికి తీసి వాహన చోదకులకు న్యాయం జరిగేలా చూడాలని సర్వత్ర కోరుతున్నారు.

నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తా : సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించి, అసంపూర్తిగా ఉన్న తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానని సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి అన్నారు. మెళియాపుట్టి మండలంలో గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా దీనబందుపురం, జలకలింగుపురం తదితర గ్రామాల్లో సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో పెచ్చులూడి మరమ్మతులకు గురైన వాటిని పరిశీలించారు. కార్యాలయంలో వివిధ అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. అనంతరం నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ఎంత మేరకు పని పెండింగ్ ఉంది, ఎంత బిల్లు జరిగింది. తదితర వివరాలను స్థానిక రెవెన్యూ శాఖ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. నూతన భవనం పనులు పూర్తై సుమారు నాలుగేళ్ళ గడిచి గత ప్రభుత్వ హాయంలో ప్రారంభం సైతం జరిగిందని, బిల్లులు చెల్లింపులు జరగకపోవడం వల్ల భవనాన్ని వారు హ్యాండోవర్ చేయలేదని ఇదే విషయమై గతంలో సైతం ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ తదితర అధికారులకు తెలియజేసినట్లు స్థానిక అధికారులు తెలియజేస్తున్నారు. నూతన తహసిల్దార్ భవన నిర్మాణ ప్రక్రియకు సంబంధించి జిల్లా కలెక్టర్ వారితో చర్చించనునట్లు సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి తెలియజేశారు. వారితోపాటుగా తహసిల్దార్ సరోజిని, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, విఆర్వోలు, సిబ్బంది తదితరులున్నారు.

ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

డ్వామా పిడి జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర-జలుమూరు : ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల కూలీలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ చిట్టి రాజు కోరారు. గురువారం మండలం జోనంకి పంచాయతీ పరిధిలో జరుగుతున్న చెరువు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులు, సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రెండు పూటలా కనీసం 6 గంటల పాటు పనులు చేయడం ద్వారా గరిష్ట వేతనం రూ. 250 వేతనం పొందాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలే యజమానులని, జాబ్ కార్డు ఉన్న కుటుంబాలు వంద రోజులు పాటు పనులకు రావడం ద్వారా ఆర్థిక భద్రతను పొందాలన్నారు. అన్ని గ్రామాల్లోనూ పనులు జరగాలని, ఇందుకుగాను కూలీలను పనులకు వచ్చే విధంగా ప్రోత్సహించాలని సిబ్బందిని ఆదేశించారు. మేట్ల నియామకం ప్రక్రియ పూర్తి చేయాలని, ఈ జాబితాను జిల్లా కార్యాలయం అందజేయాలని సూచించారు. మండలాల్లో వేతనాల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సుపరిపాలన అంశాల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. పోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటే కార్యక్రమాన్ని తక్షణం పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి వెంట ఏపీవో నారాయణరావు, ఈసీ అప్పలస్వామి, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

దోపిడీ దొంగల పాలనతో ఇదేమి ఖర్మరా బాబోయ్

విశాలాంధ్ర-పొందూరు: రాష్ట్రంలో పెట్రేగిపోతున్న వైసీపీ దోపిడి దొంగల పానాలతో ఇదేమి ఖర్మరా బాబోయి అన్న పరిస్థితి నెలకొందని జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మండలం గోరింట గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు సర్పంచ్ చింతాడ లక్ష్మీ ఆధ్వర్యంలో గురువారం ఇదేమి ఖర్మరా రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేసేం దుకు కరెంటు బిల్లులతో లింకు పెట్టి సామాన్యులకు అవి దక్కకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. సామాన్యుడికి నడ్డివిరిచే విధంగా అధిక ధరలు పెంచుతూ ఒకవైపు కూలి లేక సుధీర ప్రాంతాలకు వలస పోయే పరిస్థితి ఏర్పాట్లు చేశారని ధ్వజ మెత్తారు. నిత్యవసర వస్తువులు లింగినంటే విధంగా పెరిగే ధరలకు హద్దు లేకుండా పోతుందన్నారు. ఇసుక దోపిడీ, చెత్త పన్ను మద్యం ధరలు నిత్యవసర ధరలు సామాన్యుడు జీవితం అతలాకుతలం చేస్తున్న సర్కారుపాలకులుమాత్రం దర్జాగా దాన దోపిడీ చేస్తూ ప్రజాభక్షకులుగా మారారని విమర్శల వర్షం కురిపించారు. ముందుగా ఇంటింటా ప్రచారంలో భాగంగా సర్కారు పాలన విధానాలపై మండిపడుతూ విపులంగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతాడ కృష్ణ వాసుదేవరావు, సిపాన శ్రీ రంగనాయకులు, బలగ శంకర భాస్కరరావు అన్నపురాము, బాడనగిరి, అనకాపల్లి శ్రీరంగ లోనికి వెంకట్ కొంచాడా అప్పలనాయుడు ముగడ కవిటి నాయుడు బుడుమూరు పోలునాయుడు అన్నపు శ్రీనివాసరావు రామారావు వాసుదేవరావు వరదరాజులు వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ రైతుకు న్యాయం చేస్తాం

టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: రైతులెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి అన్నారు. మండలంలో దీనబంధుపురం, లింగుపురం గ్రామాల్లో గురువారం సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి ఆకస్మికంగా సుడిగాలి పర్యటన చేశారు. ప్రభుత్వం ఆదేశాలు మేరకు రెవెన్యూ, వ్యవసాయ శాఖల నేతృత్వంలో ఆయా ఆర్బికే కేంద్రాలలో పిఏసీఎస్, జీసిసి ఏఎంసీల ఏజెన్సీల ద్వారా నేరుగా రైతుల వద్ద నుండే ధాన్యం కొనుగోలు జరిపి మిల్లర్లకు అందజేయడం జరుగు తుందన్నారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులు కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు తెలియజేసిన వివిధ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ రైతులకు ఎక్కడ ఎటువంటి సమస్య రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖలకు అధికారులకు ఆదేశించారు. అనంతరం కల్లాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలన చేసి నాణ్యత ప్రమాణాలు సక్రమంగా ఉండేలా రైతులకు సూచనలు సలహాలు ఇస్తూనే రైతులు ఎవరు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది పడకూడదని మిగతా సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులు ప్రణాళికను రూపొందించుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తిన తమ దృష్టిలోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భనలో ఆయనతోపాటు తహశీల్దారు సరోజిని, పిఏసిఎస్ అధ్యక్షులు బాలరాజు, వ్యవసాయధికారి దానకర్ణుడు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా అప్సా రామానుజన్ గణిత పరీక్ష నిర్వహణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని ఎచ్చెర్ల, లావేరు, జి.సిగడాం, రణస్థలం మండలాల్లోనీ 20 ప్రైవేటు పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న సుమారు 1200 మంది విద్యార్థులు ఈ గణిత ప్రతిభా పరీక్షను వ్రాశారు. పరీక్ష నిర్వహణ ఓ.ఎమ్.ఆర్ (ఆప్టికల్ మార్క్ రీడర్) ద్వారా వ్రాయించారు. విద్యార్థులకు ఓఎంఆర్ సీట్లో జవాబులు వ్రాయించడం చిన్నప్పుడు నుంచే అలవాటు చేయడం ఎంతో అవసరమని భావిస్తూ ఈ విధంగా నిర్వహణ చేశారు ఈ పరీక్షలను నియోజకవర్గ అధ్యక్షులు ఎస్వీవి రమణ గౌరవ అధ్యక్షులు కెల్ల గోవింద రావు మహంతి శ్రీనివాసరావు బి.అప్పలరాజు లు పర్యవేక్షించారు.

ఘనంగా భావానీల ఇరుముడి కార్యక్రమం.

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం బోరుభద్ర గ్రామంలో గురువారం భావానీల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. భావానీల గురుభవాని కొప్పల రవికుమార్ ఆధ్వర్యంలో భావానీలు విజయవాడలో ఉన్న కనకదుర్గమ్మ కోవెలకు, వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు శివాలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

మీనామృతం తయారీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం మండలం సింగుపురం పంచాయతీ పల్లి వలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు మీనామృతం ద్రావణాన్ని పంటలకు వినియోగించేందుకు తయారు చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ ద్రావణం ముఖ్యంగా పంటలపై పిచికారి చేయడం వలన పంటల నాణ్యత పరిమాణం పెరుగుతుందని అలాగే పంటల్లో పోషక విలువలు వృద్ధి చెందుతాయన్నారు. ఇది పంటకు అత్యంత ప్రభావంతమైన వృద్ధి కారకంగా పనిచేస్తుందని రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది భాస్కర్, ఈశ్వర్, కల్పన రైతులు తదితరులు ఉన్నారు.

కంటి శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-పొందూరు : సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో విశాఖ శంకర ఫౌండేషన్ నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. స్థానిక సత్యసాయి సేవా మందిరంలో గురువారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి 73 మంది కంటి రోగులుచికిత్స నిమిత్తం హాజరు కాగా, 23 మందికి ఆపరేషన్ కు సెలెక్ట్ చేశారు. వీరికి ఆపరేషన్ నిమిత్తం విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కు పంపారు. శిబిరానికి వచ్చిన రోగులందరికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణ, పెన్నం నానాజీ, విజయసాయి, సూర్యం, సాయిరాజ్, రమేష్ల, జగన్నా, సాయి, ప్రశాంత్, సూర్యారావు సాయి నర్సింగరావు నారాయణమూర్తి కృష్ణారావు వెంకటరావు రవి వెంకటేష్ సత్యం చంద్రరావు సూరిబాబు లక్ష్మీ శారద అరుణ ప్రవల్లిక సింహాద్రి మాధవి చదువుల లక్ష్మి శిరీష విజయ తదితరులు పాల్గొన్నారు.